# కుటుంబరావుగారి సంసారగోష్ఠి

వే. సీతారామస్వామిగారు, బి.ఏ., యల్.టి.

(గత సంచిక శేషము)

"డబ్బిచ్చి తద్దినం కొనుక్కున్నట్టు, ఈసిచ్చెన తెచ్చి నెత్తిని పెట్టుకున్నాం. దీన్నెట్లా వదుల్చుకోవడం?" అనిగట్టి ప్రాబ్లం (rroblem) పట్టింది. ఏమైనా మ్యూజియమ్‌కిస్తే మన పేరుతో పడుంటుందని కలకత్తా మ్యూజియమ్ వారికి "నాదగ్గరున్న వింతవస్తువును వచ్చి తీసుకు పోవలసింద"ని ఉత్తరం వ్రాశాను. వాళ్ళేమన్నా ఇంకా రాలేదు. ఇదేదో మహాభాగ్యం అనుకొని "మేం వస్తున్నాం. మీదగ్గర ఉన్న వింతవస్తువును మరెవరికీ ఇచ్చెయ్యొద్దు. వస్తువునిబట్టి దాన్ని చూసినతరవాత మీకు మంచి ప్రెజెంటు కూడా ఇస్తాం" అని ఉత్తరం పెట్టుకు రాశారు. ప్రెజెంటూ వద్దు, ఏమల్లకాయా వద్దు. ఇది వదిలితే చాలునని నేను చూస్తున్నాను.

౨

మానిచ్చెన్నుండి, మా కొత్త ఇంట్లో కొచ్చిన నాలుగు నెల్లలోనా, తొమ్మండుగురు దాసీగుంటలు వెళ్ళిపోయారు. ఒక్కర్తెనూ వట్టుమని పదిహేను రోజులు పనిచెయ్యలేదు. ఇప్పుడున్న గుంట పేరు ఎరికి. అసమాచెప్పే పేరికి. ఆగదిలో ఏదో బ్రహ్మరాక్షసి ఉందని దడిసి రోజూ వెళ్ళిపోతానని అంటూంది. మా ఆవిడ—"పోనీ పోతే పోయింది. ఈ ఏడుజెవ్వుల వెధవ గుంటకి పనిపాట్లేమీ చేతకావు. దానికి పనిచెప్పేకన్న చేసుకుంటేనే నయం" అందిగాని, నాకు, ఏ చేతకాందో ఒకర్తె ఉంటేనేగాని, పిల్లల్తో ఇంట్లోపని, పైపనీ కూడా ఒక్కర్తె చేసుకోలేదని, మరో పావలా ఎక్కువిస్తానని ఈ ఎరికినే బతిమాలి, ఇప్పటివరకూ పనిచేయిస్తున్నాను.

మరోసంగతి ఏమిటంటే, కేవలం అన్నిపని పాట్లూ నేర్పుగా చేసేదాసీ దొరికినా ఇబ్బందుంది. "అది సరిగా చేశావు కావు, ఇదిసరిగా చేశావు కావు. ఇల్లా చేశావంటే నీజీతంలో తగ్గించేస్తాం. నువ్వేమనుకున్నావో గాని" అని కోప్పడ్డానికి అవకాశంవుండదు. మనతాహతువాళ్ళకి దాసీదానిమీద కోప్పడ్డంకూడా అదో సరదాగనక, మంచిదాసీని కుదర్చడంవల్ల ఆసరదా మనం పోగొట్టిన వాళ్ళం అవుతున్నాం. అదీగాక, మంచిదాసీదాన్ని కుదిర్చి దానిమీద మనకున్న అధికారాలు రిజర్వులో ఉండిపోయి మనమీదనే రియాక్షన్ అవుతాయేమో అని నాలో సంశయం చెప్పొద్దూ మరి ఇంకో సంగతి.

భోజనాలయినతరవాత ఇరుగుపొరుగు అమ్మలక్కలంతా మా చావిట్లో మీటింగు చేస్తారు. నేను ఆదివారం అయినా రెండోశనివారం అయినా అయితే ఆఫీసుకి శెలవు గనక భోజనం అయినతరవాత గదులో పడుకుని వింటూనే ఉంటాను.

"మీయింట్లో ఏంవండుకున్నారు? వంటనువ్వా? మీ అత్తగారా? పగలేనా రాత్రినువ్వేనా?" మామూలు ప్రశ్నలతో సంభాషణ ఆరంభమై — "ఈకొత్తకాటుచీర ఎంతకు కొన్నారు? కిరంటే ఎన్నితులాలు? ఈవడ్డాణం ఎప్పుడుచేయించుకున్నావో పోదా?" అని ఈవిధమైన కొన్నిప్రశ్నలు పడ్డతరువాత ఇంట్లోపనిచేసేదాసీగుంటమీదకి సంభాషణ దిగుతుంది. అదలంట్లువదిలెయ్యడం, కూరకి బజారుకిపంపిస్తే అణాకానీ స్వాంతంకింద వాడుకోవడం పిల్లల్ని అరుగమీదనుంచి ఎత్తెయ్యడం మొదలైనసునకార్యాలు ఒకాళ్ళని మించి ఒకాళ్లు చెప్పుకుంటూరు. మంచి కాపుగుంట గల ఇల్లాలు, పాపం! తనకష్టాలుచెప్పుకోడానికి వీల్లేక నోరుమూసుకుక్కూచో వలసిందేనా? అందుకు చేతనే కేవలం మంచిదాసీదికూడా పనికిరాదన్నాను.

ఈసంగతి మాఆవిడతో ఓపర్యాయం మనవిచేశాను. "మీసంబులు మాఅందంగా ఉన్నాయికామా? అందుకుచాతనా ఈ ఏడుజెవ్వుల వెధవగుంటని కుదిర్చారు?

మరోగంటనికుదిరి స్తేనే కుదిర్చారు లేకపోతే మానారు. దీనితో మాత్రం నేను వేగలేనుసుమండీ." అంది.

"అయితే, ఆంధ్రపత్రికలో మంచిదాసీదానికోసం ఎడ్వర్టయిజు చేస్తా" నన్నాను. "ఏమని"? అంది. "ఏమనా? ఒక అరగంట పోయాక మళ్ళీరా ఎడ్వర్టయిజ్‌మెంటు రాసుంచుతా" నన్నాను. అరగంటా అయేటప్పటికి మళ్ళీ వొచ్చింది. ఎడ్వర్టయిజ్‌మెంటు ఈవిధంగా చదివి వినిపించాను.

"కావలెను! కావలెను!!

పనిపాట్లు చక్కగాచెయ్యగలదాసీదికావలెను. దాసీదాన్ని ఎట్టివిబ్బందీ పెట్టేవాళ్ళము కాము. ఇంట్లో ఉన్న సామాను ఇష్టంలేకపోతే వద్దనిన సామాను తీసివేయుదుము. ఉదాహరణ:—త్రికోణ నిచ్చెన-పరాలూ, గ్లోబులూ, ఓమ్నీలు, తుపాకులలో బద్దలయి పోయినా కోప్పడం. ఏమే ఆలస్యంగా వొచ్చావు? అని అడిగితే, నాకట్లో ఉన్న పెద్దగడియారం చీపురుకట్ట తీసేసి బల్లలుకొట్టేయొచ్చును. ఎప్పుడో మాదా నా గడియారం వేటప్పుడూ పనికొస్తుందిగాని, దానిది ఆలస్యంగా రావటం మాకు తెలుసును. తుడిచినజాగాలో, ఘూక్ గద్దెపనిలూ, కాయిముక్కలూ, ఉంటేనే మాకళ్ళకి ఇంపుగా కనబడుతుంది. అంట్లుతోమేటప్పుడు, అక్కడక్కడ మసీ, పసుపూ, వదిలి, స్తానాలుచేయిస్తే మాన్పించిరి. ఎందుచేతంటే, మాఆవిడికి కోపం లావు. స్తానంచేస్తే కొంత కోపంచల్లారుతుంది. గరిటెలూ, పిడుగులూ, చెల్లకాపులు ఎన్నిపోకేస్తే అంతసంతృప్తిచెందుతాం. మాయింట్లోనే పడుకోవాలని నిర్బంధం లేదు. పడుకోవడానికి రాత్రిళ్ళు పెద్దసినాలకి వెళ్ళొచ్చు. రాత్రి ఎన్నిగంటలప్పుడొచ్చి పిలుపుకొట్టినా, పిలుపుతియ్యగలవాళ్ళేం గాని పిసుకొక్కవు. వాళ్ళవాళ్ళకి ఎవరికైనా, ఓయ్యంగాని, పప్పులు గాని కావలిస్తే విసిరేటప్పుడు, మేంచూస్తుండగా వాళ్ళొళ్ళపాసుకుపోవచ్చును. ఆఫుకి ఉలవలు ఉడకపెట్టేటప్పుడు పాక అంటిస్తే ఆవైభవం కళ్ళారచూడ్డం మాకూసరదావే. ఎందుచేతంటే, ఇరుగుపొరుగువాళ్ళంతావొచ్చి మానుతులో నీళ్ళతో దెయ్యడంచాత నుయ్యి పత్రభపడుతుంది. పెరటిగోడ దగ్గిర నిలబడి, పక్కింటి నౌఖరీవాడితో ఎంతసేపు మాట్లాడినా అభ్యంతరపెట్టేవాళ్ళము కాము. ఇంట్లో మేం అనుకున్న సంగతులన్నీ వీధులోవాళ్ళతో చెప్పి, మాటలు శ్వేచ్ఛగా మొయ్యొచ్చును. బజారుఖర్చు ఎంత చేసినా, పుచ్చొంకాయలు పట్టుకొచ్చినా జమాఖర్చు చెప్పమనడంగాని, వంకాయలుతిరగ్గొట్టడంగాని, చెయ్యగలవారిము కాము. నెలజీతం నెలకుముందే ఇచ్చేయము అప్పుడప్పుడు కానీ, అర్ధణా చిల్లరముక్కల కిస్తూనే ఉంటాం. పంపంపట్టేమీదచుట్టలుగాని, జేబులో సిగ్గట్లుగాని, మాయంఅయితే, ఏ దెయ్యమో పట్టుకుపోయిందనుకుంటాంగాని దాసీకుంటుమీద అనుమానపడం. పిల్లలచేతుల్లో కానీ, పరకా, ఉంటే వాళ్ళని బెల్లించి తమాషాగా ఆడబ్బులుకూడా పుచ్చుకోవచ్చును. రోగం వొచ్చి పడిపోతే, మందిప్పించి సకల ఉపచారములూ చేయుదుము. కాలూ చెయ్యి విరిగితే అప్పటికప్పుడు రసి స్వయంగా తోడుదుము. పనికిరావడానికి ఇష్టంఉన్నవాళ్లు పెద్దవీధిని, 309 నంబరు ఇంటికివచ్చి చూసుకుని, ఇంకాఏమైనా కావలిస్తే అడిగి తెలుసుకోవలసింది" అని కూలంకషంగా, చెయ్యవలసినపనులూ, ఉన్న లాభాలు కూడా తెలిసేటట్లు ఎడ్వర్టయిజ్ చేస్తా నన్నాను.

"చాల్చాలు! ఇలా చేపరులు వేస్తారా? మానం దంగా ఉంటుందికాదూ? ఉన్న సంబళంపరువూ, నిజమేఅనుకొని రేపు మనింటికి వచ్చి పడతారు. అమ్మో! మీరెంత వంకమనుషులండీ!!" అని పెదవి విరిచి, తల తిప్పి, తీక్షణంగా చూసి, చురుకుగా ఇంట్లోకివెళ్ళి పోయింది. నాకు, కూడాపడ్డాలని బుద్ధిపుట్టింది గాని ఆదరవాలిసంగతి మరోపర్యాయం మనవిచేస్తాను.